

హైదరాబాద్ వార్త

# కాంగ్రెస్‌లో తిరుగుబాట్లు



హైదరాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త : ఎన్నికల వేళ రాజకీయం రసవత్తరంగా మారుతోంది. టికెట్ ఆశించి భంగపడిన నేతలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే అధికార పార్టీ సహా ప్రతిపక్ష పార్టీ నేతలు ఇతర పార్టీలవైపు చూస్తున్నారు. సమయం చూసి వేరే పార్టీల్లోకి జంప్ చేస్తున్నారు. గాజాగా కాంగ్రెస్‌లో టికెట్ ఆశించినా అది దక్కకపోవడంతో కాంగ్రెస్ నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఏకంగా ఒక్కొక్కరు పార్టీని వీడుతున్నారు. కాంగ్రెస్ సెకండ్ లిస్టులో టికెట్ దక్కకపోవడంతో కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నారు. తమను కాదని మరొకరికి జాబితాలో చోటు దక్కడంతో అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఈ క్రమంలో పార్టీ నాయకత్వంపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. కూకట్‌పల్లి మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు పార్టీకి రాజీనామా చేశారు. వెంగళరావు కూకట్‌పల్లి టికెట్ ఆశించారు. అయితే సెకండ్ లిస్ట్‌లో కూకట్‌పల్లి టికెట్ బండి రమేష్‌కు కేటాయించింది కాంగ్రెస్. దీంతో పార్టీకి రాజీనామా చేశారు వెంగళరావు, మీడియా ముందు కన్నీళ్లు పెట్టుకున్నారు. 40 సంవత్సరాలు పార్టీని నమ్ముకుని ఉంటే అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బండి రమేష్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు కాంగ్రెస్ కార్యకర్తలు. బండి రమేష్‌ను నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని డివిజన్లలో అడ్డుకుంటామని చెప్పారు. మరోవైపు అంబర్‌పేటలో నూతి శ్రీకాంత్‌గౌడ్‌కు టికెట్ వస్తుందని అంతా అనుకున్నారు. అనూహ్యంగా రోహిణ్‌రెడ్డికి టికెట్ కేటాయించడంతో నూతి శ్రీకాంత్‌గౌడ్ వర్గం తీవ్ర అగ్రహం వ్యక్తంచేస్తోంది. తమ నాయకుడికి టికెట్ రాకుండా వి.హనుమంతరావు అడ్డుకున్నాడని వారు ఆరోపిస్తున్నారు.

**టికెట్ ఆశించి భంగపడిన పీజేఆర్ కుమారుడు విష్ణువర్ధన్‌రెడ్డి..** పార్టీ మారే ఆలోచనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కాంగ్రెస్ రెండువ జాబితాలో పేరు ఉంటుందని ఆశించారు. అందుకు భిన్నంగా పార్టీ అధిష్టానం నిర్ణయం ఉండటంతో షాక్ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయాలని భావించారు. అయితే పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో ఆ స్థానంలో మాజీ క్రికెట్ అజారుద్దీన్‌ను బరిలోకి దింపడంతో ఇప్పుడు పార్టీ మారాలనే ఆలోచన చేస్తున్నారు విష్ణువర్ధన్‌రెడ్డి. ఎల్బీనగర్ టిక్కెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసిన సీనియర్ నేతలు మల్‌రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డిని కాదని ఆపార్టీ సీనియర్ నేత మధుయాస్కీ గౌడ్‌వైపు పార్టీ మొగ్గు చూపింది. శేరిలింగంపల్లి అభ్యర్థిగా వి.జగదీశ్వర్‌గౌడ్‌ను ప్రకటించారు. ఆయన 15 రోజుల క్రితం వరకూ బిఆర్‌ఎస్‌లో కొనసాగారు. భార్యాభర్తలిద్దరూ కార్పొరేటర్లు, టిక్కెట్ హామీ లభించడంతోటే వీరు కొద్దిరోజుల కిందట కాంగ్రెస్‌లో చేరారు. ఇక కూకట్‌పల్లి టిక్కెట్..నిన్నగాక మొన్న బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన బండి రమేష్‌కు దక్కడం గమనార్హం. ఖైరతాబాద్ టిక్కెట్‌ను ముందునుంచీ అనుకున్నట్టుగానే పీజేఆర్ కుమార్తె విజయారెడ్డికి కేటాయించారు. ఇదే టిక్కెట్‌ను సీనియర్ నేత వినోద్‌రెడ్డి కూడా ఆశించారు. రాజేంద్రనగర్ టిక్కెట్‌ను జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, గౌరీ సతీష్ తదితరులు ఆశించారు. వీరిద్దరిని కాదని మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేంద్రకు ఇచ్చారు. కంటోన్మెంట్ నుంచి ప్రజాగాయకుడు గద్దర్ కుమార్తె డాక్టర్ వెన్నెలకు టిక్కెట్ కేటాయించారు. ఇప్పటివరకు ఆమె కాంగ్రెస్‌లో చేరనేలేదు. సీనియర్ నేతలు జీవకన్, బొల్లు కిషన్, శ్రీగణేష్‌లు ఆశించినా ఈ స్థానం నుంచి గద్దర్ కుమార్తెనే నిలపాలని రేవంత్‌రెడ్డి అధిష్టానం దృష్టికి తెచ్చి టికెట్ ఇప్పించుకోగలిగారు.

## లాబీయింగ్ చేయకపోవడం వలన సీటు దక్కలేదు

### భవిష్యత్తుపై నిర్ణయం తీసుకుంటా

### జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి



ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా తనను ఎంపిక చేయకపోవడం వల్ల గెల వాల్సి ఉన్న ఏకైక సీటును కూడా ఆ పార్టీ చేజారిపోయిం దని పిజెఆర్ తనయుడు, జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తన స్థానంలో వేరే వాళ్ళను అభ్యర్థిగా ఎంపిక చేస్తారని తాను కలలో కూడా ఊహించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను నిరంతం ప్రజల మధ్యలో ఉండి ఢిల్లీకి వెళ్ళి చక్కర్లు కొట్టి ఢిల్లీ, గాంధీ భవన్‌ల చుట్టూ తిరిగి లాబీయింగ్ చేయకపోవడం వలననే సీటు చేజారిందన్నారు. జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేయడం తథ్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లోని భార్య భర్తలకు, అన్నదమ్ముళ్లకు, తండి కొడుకులకు కాంగ్రెస్ పార్టీలో టికెట్లు ఇచ్చి తనకు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. కార్యకర్తలో మాట్లాడి తన భవిష్యత్తుపై తగు నిర్ణయం తీసుకుంటానని విష్ణువర్ధన్‌రెడ్డి వెల్లడించారు. కనీస వయోపరిమితిలేని హాఫ్ టికెట్ వాళ్ళకు టికెట్లు ఇచ్చి తనను పక్కన పెట్టడ ఏంటని విష్ణువర్ధన్‌రెడ్డి నిలదీశారు. అన్నింటికి భవిష్యత్తే సమాధానం చెబుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇలాంటి అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటుందని ఊహించలేదని అన్నారు.

# 15 నుంచి 20 స్థానాల్లో ఎంఐఎం పోటీ

### చార్మినార్ నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలోకీ అక్బరుద్దీన్ ఓవైసీ తనయుడు నూరుద్దీన్ ఓవైసీ





చార్మినార్, అక్టోబరు 28 ప్రభాతవార్త : హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎంఐఎంకు ప్రతీ ఎన్నికల్లో కంచుకోటగా నిలుస్తున్నది. రాష్ట్ర రాజ కీయాలలను శాసిస్తున్న ఎంఐఎంకు ఇంత వరకు పాతబస్తీలో ఎదురు లేదు. ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు ఎంఐఎంకు గట్టి పోటీ ఇవ్వలేక పోతున్నాయి. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని గోషామహల్ నియోజకవర్గం మినహా కార్వాన్, బహదూర్‌పుర, చార్మినార్, చాంద్రాయణగుట్ట, యాకుత్‌పుర, మలక్‌పేట్ అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎంఐఎం పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తు వస్తున్నారు. ఎంఐఎంకు చార్మినార్, మలక్‌పేట్, చాంద్రాయణగుట్ట, బహదూర్‌పుర, కార్వాన్, నాంపల్లి, యాకుత్‌పుర అసెంబ్లీ నియోజకవర్గాలలో బలమైన పార్టీ కేడర్ ఉంది. నాంపల్లి ఎమ్మెల్యేతో పాటు ప్రస్తుతం ఏడు మంది ఎమ్మెల్యేలు ఎంఐఎంలో ఉన్నారు. బిఆర్‌ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటిం చినప్పటికి ఇంత వరకు ఎంఐఎం పార్టీ అభ్యర్థుల జాబితాను ప్రకటించ లేదు. 2023 ఎన్నికల్లో ఎంఐఎం ప్రస్తుతం ఉన్న ఏడు ఎమ్మెల్యే సీట్లను పెంచుకోవటంతో పాటు మైనార్టీ ఓటర్లు ఎక్కువగా ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలలో దాదాపు 15 నుంచి 20 అసెంబ్లీ స్థానాలలో పార్టీ తరుపున అభ్యర్థులను నిలబెట్టాలని పార్టీ ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఎంఐఎం పార్టీ టిక్కెట్ల కేటాయింపు విషయంలో ఆచుతూచి వ్యవహరిస్తోంది. పార్టీని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో బలమైన అభ్యర్థులను ఎని్నకల బరిలోకీ దింపాలని పార్టీ యోచిస్తున్నది. కాగా ఈ సారి ఎన్నికల్లో మాత్రం వయోభారం కారణంగా ఇద్దరు సిట్టింగ్‌లకు రిటైర్‌మెంట్ ఇవ్వాలని, మరో సిట్టింగ్ ఎమ్మెల్యేకు స్థానం మార్చాలని పార్టీ నిర్ణయానికి వచ్చింది. చార్మినార్, యాకుత్‌పుర అసెంబ్లీ నియోజకవర్గాలలో కొత్త వారిని బరిలోకి దింపాలని పార్టీ భావిసో్తంది. సెప్టెంబరు నెల 17వ తేదీన మాసాబ్‌ట్యాంక్ మైదానంలో జరిగిన బహిరంగ సభలో ఎంఐఎం పార్టీ అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ ఈ సారి ఎన్నికల్లో ఎవరికి టిక్కెట్లు లభిస్తాయో చెప్పలేమని అన్నారు. కాగా చార్మినార్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతీ ఎన్నికల్లో ఎంఐఎంకు కంచుకోటగా నిలుస్తున్న చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గంలో 2023 ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రస్తుత చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ తనయుడైన నూరుద్దీన్‌ను చార్మినార్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయించాలని ఎంఐఎం పార్టీ వర్గాలలో జోరుగా చర్చ జరుగుతున్నది చార్మినార్ ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్ తన కుమారుడైన డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్ ఖాన్‌కు చార్మినార్ నుంచి అవకాశం కల్పించాలని చాలా రోజుల నుంచి పార్టీ అధిష్టానికి విజ్ఞప్తి చేశారు. 2004 ఎన్నికల్లో ఆఖరి నిమిషంలో చార్మినార్ నియోజకవర్గం టిక్కెట్‌ను ఆశించి మిస్ అయిన పాతబస్తీ చార్‌మహల్ ప్రాంతానికి చెందిన మాజీ మేయర్ మీర్ జుల్ఫికర్ అలీ ఖాన్ పాతబస్తీలోని ఏ నియోజకవర్గం నుంచినైనా తనకు పార్టీ టిక్కెట్ కేటాయించాలని కోరుతున్నట్టు సమాచారం. ఎంఐఎం పార్టీ ఎవరికి టిక్కెట్లు కేటాయిస్తుందో వేచి చూడాల్సిందే.

## బిజెపిలోకి విష్ణువర్ధన్‌రెడ్డి?

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా అజారుద్దీన్‌ను ఆ పార్టీ అధిష్టానం ఎంపిక చేయడంతో టిక్కెట్టు దక్కని మాజీ ఎమ్మెల్యే, దివంగత పిజెఆర్ తనయుడు పి.విష్ణువర్ధన్‌రెడ్డి పార్టీ మారే యోచనలో ఉన్నట్లు తెలసింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి సరైన నాయకత్వంలేమితో, ఆ పార్టీ బలహీనంగా ఉన్న తరుణంలో పి.విష్ణువర్ధన్‌రెడ్డికి బిజెపి నేతలు గాలం వేస్తున్నట్లు తెలిసింది. గత రెండు దఫాలుగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అతి తక్కువ ఓట్లను నమోదు చేసుకున్న బిజెపి ఈసారి విష్ణువర్ధన్‌రెడ్డిని పార్టీలోకి తీసుకోవాలనే యోచనలో ఉన్నట్లు తెలిసింది. జనాధరణ కలిగిన పిజెఆర్ తనయునిగా పి.విష్ణువర్ధన్‌కి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో చెప్పుకోదగ్గ రీతిలో పట్టుండడం, వ్యక్తిగత ఇమేజ్ పార్టీకి కలిసొస్తుందన్న యోచనలో ఆ పార్టీ నేతలు ఉన్నట్లు తెలిసింది. బిఆర్‌ఎస్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యేనే అభ్యర్థిగా ఉండడంతో ఆ పార్టీని ఢీకొట్టే నేత బిజెపిలో లేకపోవడం పార్టీ నేతలను కలవరపరుస్తుంది. ఈ తరుణంలో విష్ణువర్ధన్ రెడ్డినే బిజెపికి జూబ్లీహిల్స్‌లో దిక్సూచి లాగా కనిపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఆదివారం విష్ణువర్ధన్‌రెడ్డి వర్గీయులు కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలోనే తన భవిష్యత్తు కార్యాచరణను విష్ణువర్ధన్‌రెడ్డి ప్రకటించనున్నారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అజారుద్దీన్‌ను ఒప్పుకునే ప్రసక్తే లేదు

### గాంధీభవన్ ముందు ధర్నా.. నిరసన, రాళ్ళ దాడి

**గాంధీ భవన్ ముందు నిరసన కార్యక్రమం చేస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి వర్గీయులు**

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్‌ను తక్షణమే మార్చాలని, మాజీ మంత్రి స్వర్గీయ పి.జనార్ధన్‌రెడ్డి కుమారుడు విష్ణువర్ధన్‌రెడ్డికి కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించాలని కోరుతూ శనివారం గాంధీభవన్ మెట్లవద్ద బోరబండ, ఎర్రగడ్డ, రహమత్‌నగర్, డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నా చేశారు. అనంతరం గాంధీభవన్‌పై రాళ్ల దాడి చేసి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రేవంత్‌రెడ్డి ప్లెక్సీని చించేశారు. తక్షణమే కాంగ్రెస పార్టీ అభ్యర్తిగా విష్ణువర్ధన్‌రెడ్డిని ప్రకటించకపోవతే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని వారు హెచ్చరించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఏనాడు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పనిచేయని వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వటం ఎంతవరకు సమంజసమని వారు నిలదీశారు. కాంగ్రెస పార్టీ అధికారంలో లేనప్పటి నుంచి స్థానికులకు, కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలిచిన విష్ణువర్ధన్‌రెడ్డిని కావాలనే పార్టీ టికెట్ కేటాయించకుండా ఏకపక్ష నిర్ణయాలతో కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రయత్నించడంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ నిరసన కార్యక్రమంలో సుశీల్‌కుమార్, లియాకత్ అలీ, మహిళా ప్రెసిడెంట్ ప్రీతి, మైనార్టీ విభాగం ఇంచార్జ్ గౌస్, సీనియర్ నాయకుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.




## పడిపోయిన రాత్రి ఉష్ణోగ్రతలు

---------> 16.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు

---------> చలికి వణికిపోతున్న సిటీజనులు

హైదరాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త: నగరంలో చలి వణికిస్తోంది. ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండడంతో చలిగాలులు వీస్తున్నాయి. చలిగాలులతో వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు సాధారనం కన్నా మూడు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువ నమోదవుతుండటంతో సిటీజనులు చలితో గజగజ వణికిపోతున్నారు. శనివారం తెల్లవారు జామున శేరిలింగంపల్లిలో కనిష్ఠంగా 12.1 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. నగరంలో పాటు తెలంగాణ జిల్లాల్లో రాత్రి పూట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి. రాత్రివేళల్లో భయటకు రాకుండా ఉండటం మంచిదని బేగంపేట వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. నగర సగటు కనిష్ట ఉష్ణోగ్రత 16.5 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. శివారు ప్రాంతాల్లోని అనేక ప్రాంతాలు అంతకు ముందు రోజు రాత్రి సమయంలో చలి గాలులు వీచాయి. ఆది శనివారం తెల్లవారు జాము వరకు కొనసాగింది. మల్కాజిగిరిలో అత్యల్ప ఉష్ణోగ్రత 11.6 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. శేరిలింగంపల్లిలో 12.1, రాజేంద్రనగర్‌లో 12.6, సికింద్రాబాద్, కుత్బుల్లాపూర్‌లో 14 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. రానున్న రోజుల్లో చలి నుంచి కాస్త ఉపశమనం పొందవచ్చని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. అయితే నవంబరు మధ్య నాటికి ఈ ఉష్ణోగ్రతలు మరింత తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు.

## నెక్లెస్‌రోడ్‌లో ఆకట్టుకుంటున్న కలర్ ఉత్సవ్ మేళా



హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త: చంద్రయాన్‌నుంచి చంద్రుని వరకు జరిగే ప్రయాణం కళ్ళ ముందే జరిగినట్లుగా ప్రతిబింబించే విధంగా నెక్లెస్‌రోడ్‌లో ఏర్పాటు చేసిన కలర్ ఉత్సవ్ మేళా అందరినీ ఆకట్టు కుంటుంది. ముఖ్యంగా చంద్రయాన్ రాకేట్, చంద్రని వద్ద ప్రమోగ్ రోవర్ వంటి దృశ్యాలను అచ్చుగుద్దినట్లు ఏర్పాటు చేశారు. అంతేకుండా యూఎఫ్‌లో లైషిప్‌ను ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలియాన్స్ అని వినడమేకాకుండా వాటి ఆకారంతోపాటు వాటి కదలికలు ప్రత్యక్షంగా విక్షించేందుకు 25రకాల ప్రత్యేక విన్యాసాలను 3డిసౌండ్‌తో కదిలే విధంగా ఏర్పాటు చేశారు. అలాగే చిన్నారుల కోసం సన్నిరైడ్స్, డాన్సింగ్‌ప్లే, జాయింట్ వీల్, సొలంబో, డ్రాగన్ ట్రయిన్, మినిట్రెయిన్‌వంటి గేమ్స్‌ను ఏర్పాటు చేశారు. దాదాపు 45రోజులపాటు సాగే ఈప్రదర్శన సాయంత్రం 4గంటలనుంచి 10గంటలవరకు కొనసాగుతుందని నిర్వాహకులు మిర్జ రఫీక్ బేగ్ పేర్కొన్నారు.

## కారు టైరు పేలి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దుర్మరణం



హైదరాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త : కారు టైరు పేలి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దుర్మరణం పాలైన ఘటన నగర శివార్లలో జరిగింది. ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఘటన వివరాలను ఎస్సై శ్రీనివాసరావు వివరించారు. విజయనగరానికి చెందిన మురళీకృష్ణ వరప్రసాదరావు (51) గచ్చిబౌలిలోని టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. దసరా పండుగ కోసం తమ సొంత ఊరు విజయనగరానికి కుటుంబంతో సహా వెళ్లారు. అక్కడి నుంచి భార్య నీలవేణి, కుమారుడు నెహంత్, తండ్రి లక్ష్మణ్‌రావు హైదరాబాద్‌కు వస్తుండగా..ఆదిభట్ల వద్ద ఔటర్ రింగ్‌రోడ్‌పై కారు టైరు పేలింది. దీంతో కారు పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవింగ్ చేస్తున్న వరప్రసాదరావు అక్కడికక్కడే మృతి చెందారు. తండ్రి, భార్య, కుమారుడికి స్వల్పగాయాలయ్యాయి.

### పాతబస్తీలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించిన పోలీసులు



ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్న హుస్సేనీఆలం సిఐ సురేందర్

చార్మినార్, అక్టోబరు 28 ప్రభాతవార్త : ఎన్నికలు సందర్భంగా పాతబస్తీ ప్రజలకు ధైర్యం కలిగించటానికి శనివారం హుస్సేనీఆలం పోలీసులు పలు ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. మూసాబౌలి నుంచి ప్రారంభమైన ఫ్లాగ్‌మార్చ్ పెట్లాబూర్జు, చార్‌మహల్, చంద్రికపురం, కోకాకి తట్టి, మహేశ్వరి విద్యాభవన్‌తో పాటు పలు ప్రాంతాలలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో హుస్సేనీఆలం ఇన్‌స్పెక్టర్ సురేందర్, ఎస్ఐ నవీన్‌తో పాటు పోలీస్ సిబ్బంది, ఎఆర్ ప్లాటూన్ సిబ్బంది పాల్గొన్నారు.

### నకిలీ వేలి ముద్రలతో కమిషన్లు

## ఉద్యోగి అరెస్ట్





హైదరాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త: నకిలీ ఫింగర్ ప్రింట్స్‌తో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల హాజరు వేసి కమిషన్లు దండుకుంటున్న జిహెచ్‌ఎంసి ఉద్యోగిని సెంట్రల్ క్రైమ్ అధికారులు పట్టుకున్నారు. అతనితోపాటు పనిచేస్తున్న 22 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సింథటిక్ వేలి ముద్రలను, ఉద్యోగుల హాజరు నమోదుకు ఉపయోగించే బయోమెట్రిక్ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. గోషామహల్ సర్కిల్ 14, జిహెచ్‌ఎంసిలో శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సబావత్ రవికుమార్ తన అధీనంలో ఉన్న డూప్లికేట్ వేలిముద్రలు తయారు చేసి వారి హాజరును గుర్తించేందుకు ఉపయోగించి, వారి నుంచి కమిషన్ వసూలు చేశాడు. అయితే ఇదే నకిలీ ఫింగర్ ప్రింట్స్ కేసులో సెప్టెంబరు 15న గోషామహల్ జిహెచ్‌ఎంసి సర్కిల్ 14లో శానిటరీ ఫీల్ట్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న సాయినాథ్, నాగరాజులను టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. వారినుంచి 31 నకిలీ సింథటిక్ వేలిముద్రలు, మూడు బయోమెట్రిక్ మిషీన్లను స్వాధీనం చేసుకున్నారు.

## కిడ్నాప్ కేసులో ఐదుగురు రౌడీ షీటర్లు అరెస్టు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి చందనా దీప్తి

కంటోన్మెంట్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: ఒ కిడ్నాప్ కేసులో ఐదుగురు రైడీ షీటర్లను అరెస్టు చేశామని ఉత్తర మండలం డిసిపి చందనా దీప్తి తెలిపారు. శుక్రవారం అర్ధరాత్రి మారేడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మారేడ్‌పల్లికి చెందిన రౌడిషీటర్ సన్నీయాదవ్ సందీప్, అజయ్‌లపై దాడి చేశాడు. ఈ కేసు విషయంపై రాజీపడాలని బాధితున్ని కిడ్నాప్ చేశారు. దాంతో బాధితుడు పోలీసుల కు ఫిర్యాదు చేయడంతో భయాందోళనకు గురి కావడం వల్ల మారేడ్‌పల్లి ఎస్ఐ లక్ష్మి నారాయణ ఫిర్యాదు మేరకు ఎసుమోటో కేసుగా నమోదు చేసుకొని మారేడ్‌పల్లికి చెందిన రౌడీ షీటర్లు సన్నీ యాదవ్ 21, సి.క్రిష్ణ యాదవ్ 47, వాల్మీకి నగర్‌కు చెందిన విశ్వేందర్ 25, సంజీవయ్య నగర్‌కు చెందిన కె.రవిందర్ రెడ్డి, లాలాగూడకు చెందిన చంద్రప్రభులను అరెస్టు చేసినట్లు తెలిపారు. సన్నీయాదవ్‌పై 17 కేసులు, క్రిష్ణ యాదవ్‌పై 34 కేసులు, విశ్వేందర్‌పై 6 కేసులు, రవిందర్ పై 4 కేసులు, చంద్రప్రభుపై అలియాస్ బబన్‌పై 4 కేసులు ఉన్నట్లు డిసిపి తెలిపారు. వీరితో పాటు వీరబాబు అనే అడ్వకేట్‌పై కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. ఎన్నికల ప్రచారాల్లో రౌడీ షీటర్లు కనిపిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. అవసరమైతే రౌడీ షీట ర్లపై పిడియాక్ట్ వేస్తామన్నారు. ఈ సమావేశంలో టాస్క్ ఫోర్స్ డిసిపి నిఖితా పంత్, అడిషనల్ డిసిపి మధుసూదన్ రావ్, గోపాలపురం ఏసిపి ఎన్.సుధీర్, మారేడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ తిమ్మప్పలు పాల్గొన్నారు.

### దుప్పట్లు పంపిణీ చేసిన ఎసిపి



చార్మినార్, అక్టోబరు 28 ప్రభాతవార్త : సమాజంలోని పేద ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్ అన్నారు. చలి కాలం ప్రారంభం కావటంతో శనివారం రాత్రి చార్మినార్ పరిసన ప్రాంతాలలోని రహదారులలో ఉన్న బిచ్చగాళ్లకు ఆయన దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీదలను ఆదుకోవటానికి ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని తెలిపారు.

## పురోగతి ప్రస్థానంలో సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని నడిపాం

### డీప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్



ఇసుక బావి వద్ద పాదయాత్ర చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మారావుగౌడ్

తార్నాక, అక్టోబర్ 28 ప్రభాతవార్త: పురోగతి ప్రస్థానంలో సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని నడిపామని, ప్రజలను ఓట్లు అడిగే హక్కు మాకే ఉంటుందని డీప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. తార్నాక డివిజన్ లాలాపేట్ ఇసుక బావి, వినోభానగర్ తదితర ప్రాంతాల్లో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి, కార్పొరేటర్లు రాసూరి సునిత, సామల హేమ, కంది శైలజ, నాయకులు కిషోర్ గౌడ్, కిరణ్‌కుమార్, రామేశ్వర్ గౌడ్‌తో పాటు పలువురి నాయకులు, కార్యకర్తలతో కలిసి పద్మారావు గౌడ్ ప్రచారం నిర్వహించి గడపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. 50 సంవత్సరాలల్లో చేయని అభివృద్ధిని తాను ఎమ్మెల్యే అయిన తరువాత చేశానని తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో పద్మారావు గౌడ్ కోడళ్ళు ప్రచారంలో తిరిగి ఆకట్టుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి మంచిస్పంద వచ్చింది. ఈ కార్యక్రమంలో నాయకులు కంది నారాయణ, కరాటే రాజు, స్టాలిన్, సిహెచ్ సునిల్ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి, మధు బాబు, కూరెల్లి నాగరాజు గౌడ్, నాగేశ్వర్ రావు గౌడ్, లాలాపేట్ లల్లూ ముదిరాజ్, ఎర్ర శ్యామ్, నాగు, వరికుప్పల శ్యామ్ పలువురు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న జోష్

**ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్‌కు అభినందనల వెల్లువ**

**బీఆర్ఎస్, యువజన సంఘాల నేతల మద్దతు**

**కాంగ్రెస్‌లో భారీగా చేరికలు**

శేరిలింగంపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త : తెలంగాణలో కాంగ్రెస్‌శకం ప్రారంభమైందని శేరిలింగంపల్లి కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన రెండవలిస్టులో శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జగదీశ్వర్‌గౌడ్‌ను ప్రకటించటంతో ఆయన అబిమానులు పెద్దఎత్తున నల్లగండ్లలోని ఆయన నివాసానికి చేరుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం ఉదయం నుంచే నియోజక వర్గంలోని వివిధప్రాంతాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఆయన ఇంటికి తరలివచ్చారు. ఇందులోభాగంగా టీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని జగదీశ్వర్‌గౌడ్ కాంగ్రెస్‌పార్టీ కండువాతో పార్టీలోనికి ఆహ్వానించారు. అదే విధంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు సురేందర్ ,దర్గా ప్రవీణ్ ముదిరాజ్ సుమారు 300 మంది యూత్ సభ్యులు యువ నాయకులతో కలిసి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ సమక్షంలో యువనాయకులు సురేందర్, రాజు, మహేశ్, నర్సింహా, జంజీర్, సుధీర్, జాబిర్, కిరణ్, శ్రీకాంత్, మణి, రాజు, శ్రీశైలం, ప్రవీణ్ ముదిరాజ్, కృష్ణ, రాములు, వినయ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌శకం మొదలైందని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీకి అధికారం కట్టబెట్టడం ద్వారా సోనియాగాంధీ రుణం తీరు ్చకునేందుకు తెలంగాణ ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్‌పార్టీ 85సీట్లు పైచిలుకు స్థానాల్లో గెలుపొంది సత్తా చాటుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునందన్‌రెడ్డి, మహిపాల్‌యాదవ్, బద్దం కొండల్‌రెడ్డి, సంజీవరెడ్డి, గఫూర్, విష్ణువర్ధన్‌రెడ్డి, దశరథ్‌గౌడ్, ఆశ తదితరులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ సమక్షంలో భారీగా పార్టీలో చేరుతున్న వివిధ పార్టీలనేతలు, కార్యకర్తలు

## గాంధీని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

### కార్పొరేటర్ దొడ్ల



సమావేశంలో కార్యకర్తలతో మాట్లాడుతున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

కూకట్‌పల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త: నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజల మనిషి ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ సమావేశమై రానున్న ఎన్నికల కార్యాచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యే గాంధీ తోడ్పాటుతో ఆల్విన్ కాలనీ డివిజన్‌ను, అలాగే వెంకటపాపయ్య నగర్ కాలనీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, కాశినాథ్‌యాదవ్, శివరాజ్‌గౌడ్, కిషన్, అంజయ్యయాదవ్, రాందాస్‌గౌడ్, నాగేశ్వరరావు, నరసింహా, జనార్ధన్‌రావు, వెంకటస్వామిగౌడ్, జీవన్‌రెడ్డి, యాదగిరి, రమేష్, సాయిగౌడ్, సద్మయ్య పాల్గొన్నారు.

## బూత్ స్థాయి సమావేశాలు

నిజాంపేట్, అక్టోబర్ 28, ప్రభాతవార్త: నేడు ఉదయం 8గంటలకు బిఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి సమావేశాలలో భాగంగా ఎమ్మెల్యే కెపి వివేకానంద్, మేయర్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డి అధ్యక్షతన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగంపాండు ముదిరాజ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ ప్రెసిడెంట్ రంగరాయ ప్రసాద్, స్థానిక డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి బిఆర్ఎస్ బూత్ స్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశాలలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్‌ల అధ్యక్షులు, అనుబంధ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, నాయకులు, మహిళా నాయకులు, అయా డివిజన్ అసోసియేషన్ సభ్యులు, పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు.

## సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 28, ప్రభాతవార్త : చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాలే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌కి హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తాయని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. కొంపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద సమక్షంలో 125 గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్, ముఖ్య నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు మాట్లాడుతూ గాజులరామారం డివిజన్‌లో కోట్ల రూపాయల నిధులతో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, ఇది ప్రజలకు స్పష్టంగా వివరిస్తే బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



మోతీనగర్ డాన్‌బోస్కో డిగ్రీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డేలో విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేస్తున్న ఉస్మానియా విశ్వ విద్యాలయం మానసిక నిపుణులు ప్రొఫెసర్ అంజలా డేవిడ్

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త : మోతీనగర్‌లోని డాన్‌బోస్కో డిగ్రీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. 2020,23 అకాడమిక్ ఇయర్‌లో డిగ్రీ పూర్తిచేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉస్మానియా విశ్వ విద్యాలయం మానసిక నిపుణులు ప్రొఫెసర్ అంజలా డేవిడ్, రేవరెండ్ ఫాదర్ గోపి పీటర్‌రెడ్డిలు పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ థామస్ అక్వినాస్, కామర్స్ హెచ్‌ఓడి బాలరాజు, కంప్యూటర్ హెచ్‌ఓడి రవి, అప్లైడ్ సైన్స్ హెచ్‌ఓడి కృష్ణజోషి, కో ఆర్డినేటర్స్ ఫాతిమా, సతీష్, కళాశాల సిబ్బంది విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ఎంతో కష్టపడ్డా..

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ఎంతో కష్టపడ్డానని అలాంటిది తనకు టికెట్ ఇవ్వకుండ అజారుద్దీన్‌కు కేటాయించడాన్ని పిజెఆర్ తనయుడు కాంగ్రెస్ మాజీ శాసన సభ్యులు పి.విష్ణువర్ధన్ రెడ్డి తప్పు పట్టారు. రెండో జాబితాలలో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి టికెట్ తనకు రాకపోవడంతో మనస్థాపం చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి తన అనుచరులతో చర్చించాక భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే ఖైరతాబాద్ నియోజకవర్గంలో గతంలో పిజెఆర్ అనీ జూబ్లీహిల్స్ ఏర్పడ్డాక నగరంలో కాంగ్రెస్ పార్టీకి పిజెఆర్ పేరే గుర్తుకు వస్తుందని అలాంటిది ఆయన తనయుడిగా తనకు టికెట్ ఇవ్వకుండా చాలా అవమాన పరిచారని అయిన తాను పోటీలో ఉంటున్నానని పేర్కొన్నారు. ఇందుకు గాను ఆదివారం ఉదయం 9:30గంటలకు రాజీవ్‌నగర్‌లో భావన ఎన్‌కేవ్‌లో పిజెఆర్, పివిఆర్ అభిమానులు అందరితో సమావేశం ఏర్పాటుచేసి భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తారని తెలిపారు.

## ఆర్య వైశ్య సేవలు మరువలేనివి : మంత్రి తలసాని



ఆర్యవైశ్య ప్రముఖుల సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: సేవకు మారుపేరు ఆర్యవైశ్యులని రాష్ట్ర మంత్రి, సనత్ నగర్ బిఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శనివారం మారేడ్‌పల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ఆర్య వైశ్య ప్రముఖులు, వాసవీ క్లబ్ సంస్థల ద్వారా ఏర్పాటు చేసిన సమావేశంలో తలసాని మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు రాజకీయంగా అధిక ప్రాధాన్యత కల్పించిందన్నారు. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కార్పొరేషన్ చైర్మన్లు, మున్సిపల్స్ చైర్మన్ల పదవులకు వైశ్యులకు పదవులు కల్పించిందన్నారు. గత 10 సంవత్సరాల్లో ఎంతో మందికి ఉపకారం చేశామన్నారు. వచ్చే నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో తనకు మద్ధతుగా నిలిచి బారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు సోమానంద్, ఐత రాములు, జగదీశ్, వెంకట నారాయణ, నాగమణి, యాదగిరి, భాస్కర్, ప్రకాశ్ పాల్గొన్నారు.

## పెన్షనర్లు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ప్రసంగిస్తున్న తెలంగాణ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొక్కుల దేవేందర్

చిక్కడపల్లి, అక్టోబరు 28 ప్రభాతవార్త: రాబోయే కొత్త ప్రభుత్వంలోనైనా తెలంగాణ రాష్ట్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్లు, ఉద్యోగుల సమస్యలు పరిష్కార మవుతాయని ఆశతో ఎదురుచూస్తున్నారని తెలంగాణ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొక్కుల దేవేందర్ పేర్కొన్నారు. శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో సంఘం సర్వసభ్య సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు కొక్కుల దేవేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొక్కుల దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రంథాలయ సంస్థ ఉద్యోగులకు, పెన్షనర్లకు సాలరీ గ్రాంట్ కింద ప్రభుత్వమే జీతాలు పెన్షన్స్ చెల్లిస్తున్నారని, వాటిని 0101 పద్దు కింద ట్రెజరీ నుంచి చెల్లించాలని, ఎటువంటి ఆర్థికభారం ఉండదనే విషయాన్ని గత 20 సంవత్సరాల నుంచి ప్రభుత్వాలకు వినతిపత్రాల ద్వారా తెలపడం జరిగిందని, అయినా స్పందనలేదని అన్నారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర పెన్షనర్ల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి నవనీతరావు, లైబ్రరీ పెన్షనర్ల రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి సోమశివయ్య, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడి ప్రాణాలకు భద్రత కల్పించాలి

### టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

ధర్నాచౌక్, అక్టోబర్ 28, ప్రభాతవార్త: రాజమండ్రి జైలులో ఉన్న చంద్రబాబు నాయుడి ప్రాణాలకు భద్రత కల్పించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. శనివారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు తన భద్రత విషయంలో వ్యవహరిస్తున్న తీరు అన్యాయంగా ఉందని జడ్జికి లేఖరాసినప్పటికీ న్యాయవ్యవస్థ స్పందించకపోవటం విచారకరమని అన్నారు. మాదకద్రవ్యాల కేసులో 70, 80 మందికి పైగా ఇదే జైలులో ఉండటం, వైఎస్సార్ సీపీ హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖలను విన్నతరువాత ఒక పథకం ప్రకారం చంద్రబాబునాయుడిపై ప్రభుత్వం ఆడిస్తున్న కుట్రలో భాగమని స్పష్టమవుతోందని అన్నారు. ఒకనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశంలోనే ప్రముఖ నాయకులలో ఒకరిగా పేరొందిన చంద్రబాబు నాయుడు తన భద్రత విషయంలో అనుమానాలు వ్యక్తం చేస్తున్నా పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించటం దారుణమని అన్నారు. రాజకీయ కుట్రలకు చంద్రబాబునాయుడు వంటి వ్యక్తిని బలి చేయాలని చూస్తే తెలుగు ప్రజలు సహించబోరని హెచ్చరించారు. చంద్రబాబునాయుడికి ఏది జరిగినా ప్రజలంతా తిరగబడతారని, ప్రభుత్వమే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. తక్షణమే ప్రభుత్వం, న్యాయస్థానాలు స్పందించి, చంద్రబాబునాయుడి ప్రాణాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, జి.యాదగిరిరావు, సత్యనారాయణ, జి.శ్రీనివాస్‌గౌడ్, రవిగౌడ్, మల్లేశం పాల్గొన్నారు.

## లక్ష్మణ్‌యాదవ్‌కు అంబర్‌పేట్ కాంగ్రెస్ టికెట్ కేటాయించాలి

### అఖిలభారత యాదవ్ మహాసభ డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌యాదవ్, యశ్వంత్‌రాజ్

హైదరాబాద్, అక్టోబరు 28,ప్రభాతవార్త: ఏళ్లతరబడి అంబర్‌పేట్‌లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న అఖిలభారత యాదవ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్‌కు టికెట్ కేటాయించకపోవడం అన్యాయమని దీనిపై కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచన చేసి టికెట్ కేటాయించాలని యువజనవిభాగం రాష్ట్ర అధ్యక్షులు అయిలబోయిన రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమూవేశంలో ఆయన మాట్లాడుతూ స్థానికుడైన లక్ష్మణ్‌యాదవ్‌ను కాదని నియోజవకర్గానికి సంబంధం లేనివ్యక్తిని తతీసుకురావడం సమంజసం కాదన్నారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌పార్టీకి యాదవులు అండగా ఉంటే తెలంగాణలో రెడ్డి నాయత్వం అణచివేసే కుట్ర చేస్తుందన్నారు. మన్మోహన్‌ప్రధాని గా ఉన్న సమయంలో ములాయంసింగ్‌యాదవ్, శరద్‌యాదవ్, లాలూప్రసాద్‌యాదవ్ వంటి యాదవ నాయకులు కాంగ్రెస్‌పార్టీని తమ భుజస్కందాలపై వేసుకున్న విషయాన్ని మరిచిపోవద్దన్నారు. ఈసమావేశంలో జాతీయ యువజన కోఆర్డినేటర్ గొర్ల యశ్వంత్‌రాజ్ యాదవ్, యువజనసంఘం గ్రేటర్ అధ్యక్షులు ఎం.విజయ్‌యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## షేక్‌పేట డివిజన్‌లో రథంపై ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న మాగంటి గోపినాథ్

ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త : షేక్‌పేట్ డివిజన్ శివాజీనగర్, వినోభానగర్, దత్తాత్రేయ నగర్, ఐకమత్య నగర్‌లలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని గల్లీలన్నీ గులాబీమయంతో నిండిపోయాయి. ఈ ప్రచారంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని మాగంటి గోపినాథ్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు దుర్గం ప్రదీప్‌కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ సజ్జాద్ హుస్సేన్, శివాజీ నగర్ అధ్యక్షుడు బాలకృష్ణ, సుభాష్ మల్లేష్, శ్రీనివాస్, వినోభానగర్ రమేష్, దత్తాత్రేయ నగర్ మధు, శ్రీనాథ్, రాజశ్రీ, ఐక్యమత్యనగర్ కుమార్, మహేష్, కృష్ణ, డివిజన్ నాయకులు వీరేష్, ఎల్లేష్ మహిళా అధ్యక్షురాలు పార్వతి, ఉపాధ్యక్షురాలు సరస్వతి, సునీత, రమేష్, పరమేష్, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా సాంస్కృతిక దిగ్గజాలకు సేవా పురస్కారాల ప్రదానోత్సవం

నాంపల్లి, అక్టోబరు 28 ప్రభాతవార్త : చిమ్మపూడి శ్రీరామమూర్తి బహుముఖీన ప్రజ్ఞాశాలిగా సాహిత్యం, సంగీతంలో ఉన్నటువంటి వారిద్దైన ప్రత్యేక ప్రతిభను కనబరచడంతోపాటు ఫౌండేషన్‌ను ఏర్పాటుచేసి నాలుగు సంవత్సరాలు చేస్తున్న వివిధసేవలు, వైవిధ్యభరిత కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావులు కొనియాడుతూ పురస్కారగ్రహీతలకు శుభాభినందనలు తెలిపారు. చిమ్మపూడి ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో సంస్థ చతుర్ధ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని దూరదర్శన్ మాజీ డైరెక్టర్ డా. పాలకుర్తి మధుసూదనరావు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథి తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఆత్మీయ అతిథులు సుధామ, జి.సత్యవాణి, భాష్యం యదుమోహన్, చిమ్మపూడి శ్రీరామమూర్తి తదితరులతో కలిసి చిమ్మపూడి ఫౌండేషన్ సాహిత్య, సామాజిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక సేవాసంస్థ చతుర్ధ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా సంస్థ వార్షిక సంచికను ఆవిష్కరించారు.

## శ్రీవారి సేవలో ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, అక్టోబరు 28ప్రభాతవార్త: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యేముఠాగోపాల్ దంపతులతో పాటు, ఆయన తనయుడు బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహ్ దంపతులు కూడా స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం స్వామివారి పాదాల వద్ద బీఫామ్ పెట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి శేషవస్త్రాలతో పాటు తీర్థప్రసాదాలను అందించారు.

## రీజెన్సీలో మెగా రక్తదాన శిబిరం



హైదరాబాద్ అక్టోబర్ 28,ప్రభాతవార్త: అంతర్జాతీయ పాకశాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బంజారాహిల్స్‌లోని రీజెన్సీ హోటల్‌మేనేజ్‌మెంట్ కాలేజీలో మెగారక్తదాన శిబిరం నిర్వహించారు. దీంతో విద్యార్థులు పెద్దఎత్తున్న పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రమేష్‌కుమార్, మాస్టర్ చెఫ్ ఆథర్, కార్పొరేట్ చెఫ్ రమేష్‌యాదవ్, చెఫ్ సతీష్‌కుమార్ తదిరులు పాల్గొన్నారు. ఈఏడాది గ్రోయింగ్ గ్రేట్ అనే థీమ్‌తో ..వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ చెఫ్స్‌సొసైటీస్, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ కలినరీ అసోసియేషన్స్, సిఐహోటల్స్ ఆఫ్ హైదరాబాద్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రమేష్‌కుమార్ తెలిపారు. విద్యార్థుల నుంచి సేకరించిన రక్తాన్ని ఎన్టీఆర్ ట్రస్టుకు అందజేశామని ఈరక్తదాన శిబిరంతోఆటు అనాథ పిల్లలకు అన్నదానం చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు మంచి ఆరోగ్యకరమైన ఆహారం ఎలా తయారు చేయాలనే అంశాలపై అవగాహన కల్పించడంతోపాటు వారికి సేవ కార్యక్రమాలపై ఆసక్తి పెంపొందించాలన్నదే అంతర్జాతీయ పాకశాస్త్ర దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

## కంటోన్మెంట్‌లో బిజెపి అభ్యర్థిని గెలిపించాలి : సుస్మిత



7వ వార్డులో పాదయాత్ర చేస్తున్న బిజెపి నాయకురాలు సుస్మిత తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 28 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని, ఆ పార్టీ సీనియర్ నాయకురాలు డాక్టర్ సుస్మిత శంకర్‌రావ్ తెలిపారు. శనివారం 7వ వార్డులోని సెంట్రల్ బ్యాంట్రీ, 173,174 పోలింగ్‌బూత్ ప్రాంతాల్లో ఆమె పర్యటించి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రశాంత్ ప్రభు, సుధీర్, మంజులాలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 28, ప్రభాతవార్త : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని ఇండియన్ ప్రజా కాంగ్రెస్(ఐపిసి) వ్యవస్థాపక అధ్యక్షులు డా.గూడురి చెన్నారెడ్డి జాతీయ సమైక్యతను పటిష్ట పరుచుటకు భారతదేశ సర్వతోముఖాభివృద్ధికై ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ స్థాపించడం జరిగిందని మహిళా సాధికారత వికలాంగుల వృద్ధుల వితంతువుల మైనార్టీలకు సముచిత స్థాపన కల్పనకు కృషి, విద్య, వైద్యం, కార్మికుల కర్షకుల, సమస్యలు, కర్మాగారాలు, విద్యార్థి, ఉపాధ్యాయుల, సమస్యలతో పాటు ఉపాధి కల్పనకు పాటు పడుతూ అందరికి సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యర్థికి మద్దతు తెలపాలని కోరారు.

## నవంబర్ 7నుంచి 9వరకు హైలైఫ్ ఎగ్జిబిషన్

హైదరాబాద్, అక్టోబరు 28,ప్రభాతవార్త: నవంబర్ 7నుంచి 9వరకు మాదాపూర్ హైటెక్‌సిటీలోని నోవాటెల్‌హోటల్‌లో హైలైఫ్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు శనివారం బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సినీ కథానాయిక లహరీతోసహా పలువురు మోడల్స్ సందడి చేసి వస్త్రప్రదర్శన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా పలువురు డిజైనర్లు డిజైన్ చేసిన సరికొత్త వస్త్రలను పరిచయం చేస్తూ ..ప్రదర్శించిన ఫ్యాషన్‌షో అద్యంతం అలరించింది. మూడు రోజులపాటు జరిగే ఈ ఎగ్జిబిషన్‌లో దేశవ్యాప్తంగా పేరొందిన దాదాపు 400 మందికిపైగా డిజైనర్లు తమ ఉత్పత్తులను నగరవాసులకు పరిచయం చేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

### కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ

## కోఆర్డినేటర్‌గా జి.కన్నయ్యలాల్

చార్మినార్, అక్టోబరు 28 ప్రభాతవార్త : పాతబస్తీ బహదూర్‌పుర నియోజకవర్గానికి చెందిన టిపిసిసి కార్యదర్శి జి.కన్నయ్యలాల్ కార్వాన్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కన్నయ్యలాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.కాగా చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్‌గా జావిద్ అక్రమ్,యాకుత్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్‌గా శ్రీకాంత్ యాదవ్,బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్‌గా దేవేందర్ రెడ్డిలు నియమితులయ్యారు.

## అంబర్‌పేట డివిజన్ బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం



పాల్గొన్న అంబర్‌పేట కార్పొరేటర్ విజయకుమార్‌గౌడ్, సిదార్థ ముదిరాజ్ తదితరులు

హైదరాబాద్ అక్టోబరు 28 ప్రభాత వార్త: అంబర్‌పేట డివిజన్‌లోని ఎస్‌విఆర్ ఫంక్షన్ హాల్‌లో డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సిదార్థ మూదిరాజ్ అధ్యక్షతన బూత్‌స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి కార్యకర్తలు, నాయకుల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా అంబర్‌ఎపేట కార్పొరేటర్ ఇ.విజయకుమార్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి హాజరై కార్యకర్తల అభిప్రాయాలు, వారి సూచనలను తెలుసుకుని నాయకులకు, కార్యకర్తలు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లాలని, డివిజన్‌లో బిఆర్ఎస్అభ్యర్థి కాలేరు వెంకటేశ్ చేసి అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి ఓట్లు అడగాలన్నారు. ఎమ్మెల్యే తన సొంత డబ్బులతో చేసిన పనులను కూడా ప్రజలకు వివరించాలని కోరారు. అంబర్‌పేట డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్, సీనియర్ నేతలు, కార్యకర్తలు, మైనారిటీ నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## అధికార దుర్వినియోగం చేయడం సహించం

బేగంపేట అక్టోబరు 28,ప్రభాతవార్త : అధికార పార్టీ నాయకులు అధికారాన్ని,అధికారులను అడ్డుపెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడితే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ రాంగోపాల్‌పేట డివిజన్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ హెచ్చరించారు. శనివారం ఆవుల మంద లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసీ అధికారులు ,కొందరు పోలీసులు తమ పార్టీ కార్యాలయానికి వచ్చి పోలింగ్ బూత్ కు దగ్గరలో ఉందని వెంటనే కార్యాలయాన్ని మూసివేయాలని బెదిరిస్తున్నారని మల్లిఖార్జున్ ఆరోపించారు.నిబంధనల ప్రకారం ఎన్నికల బూత్‌కు కార్యాలయం ఎంత దూరంలో ఉందో కొలతల వేయించి నోటీసులు ఇచ్చిన తరువాత మూసివేయాలని ఆదేశించాల్సి ఉంటుందన్నారు.అలా కాకుండా అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో అధికారులు,పోలీసులు బలవంతంగా పార్టీ కార్యాలయాన్ని మూసివేసేందుకు ప్రయత్నిస్తున్నారని,ఇది సరైంది కాదని ఆయన అన్నారు.మహిళా నాయకురాలు ఉషా మాట్లాడుతూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తాను పాల్గొన్నాను అనే కారణంతో పోలీసులు తన ఇంటిపై దాడిచేసి సోదాలు చేసారని,ఇది సరైన పద్ధతి కాదని ఆమె పేర్కొన్నారు.

## మల్లికార్జున నగర్‌లో బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న కాలేరు

హైదరాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజకవర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శనివారం కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్, ఇతర ముఖ్యనాయకులతో బాగ్ అంబర్‌పేట డివిజన్, మల్లికార్జున నగర్‌లోని శివాలయంలో స్వామికి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో మల్లికార్జున నగర్ చెందిన బిజెపి ప్రముఖులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కాలేరు కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో వెంకటస్వామి, తిరుపతి, లక్ష్మి, బి.రాజేశ్వరిచారి, కె.నారాయణ, యు.శ్యాంసుందర్, శాంతమ్మ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమానికి పాటు పడుతుందన్నారు. వచ్చే ఐదేళ్ళ కాలంలో చేపట్టబోయే కొత్త పథకాలను వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ మల్లికార్జున నగర్‌ను ఎంతో అభివృద్ధి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడమే లక్ష్యం

సైఫాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త: దళితుల ఐక్యతకు గొడ్డలిపెట్టులా తయారైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రధానంగా ఓడించడమే తమ పార్టీ తక్షణ కర్తవ్యమని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో టి–పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని ఓడించడానికి సన్నద్ధమవుతున్నామని, ఆ నియోజకవర్గంలో బిసి అభ్యర్థిని గెలిపించడానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వడ్లమూరి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పటేల్, రెడ్డి సామాజిక వర్గం రాజకీయ అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి తహతహలాడుతున్నదని ధ్వజమెత్తారు. వారు గెలిస్తే దళిత జాతి తీవ్రంగా అన్యాయానికి గురవుతుందని, దళితులకు భవిష్యత్తు ఉండదన్నారు. రెడ్ల ఆధిపత్యాన్ని ఈ ఎన్నికల్లో అడ్డుకుంటామని, దళిత బహుజన స్వతంత్ర ప్రజాస్వామిక శక్తులే రాజకీయ ప్రత్యామ్నాయంగా నిలవబోతున్నారని ఆయన హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఫండ్ కోసం కోట్ల రూపాయలు వసూలు చేస్తున్న రేవంత్‌రెడ్డి, సిఎం కెసిఆర్‌తో ఒప్పదం చేసుకుని బిఆర్ఎస్ అభ్యర్థులు, బిజెపిలోని రెడ్డి సామాజిక వర్గం అభ్యర్థులను గెలిపించుకోవడానికి కృషి చేస్తున్నారని ఆరోపించారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత



గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కెటిఆర్

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 28, ప్రభాతవార్త : ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ కూకట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా తయారవుతుంది. ఇప్పటికే టికెట్ స్థానికేతరులకు కేటాయించారని లోలోపల కుమ్ములాటలు జరుగుతుంటే తాజాగా మూసాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చున్ను పాషా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఐటి, మున్సిపల్‌శాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ని కలిసి గులాబీ కండువా కప్పుకున్నారు. తెలంగాణ రథసారధి కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఎతంగానో అభివృద్ధి చెందిందని, హైదరాబాద్ నగరంలో శాంతి భద్రతలు పాడాడటానికి పటిష్టమైన చర్యలు తీసుకున్నారని, ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆహర్నిశలు కృషి చేస్తున్నారని, అదేవిధంగా కూకట్‌పల్లి నియోజకరవ్గంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గతంలో ఏ నాయుడు చేయని అభివృద్ధిని చేసి చూనెట్టారని, వారిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం మా బాధ్యత అని చున్ను పాషా అన్నారు. కెటిఆర్‌ను కలిసిన వారిలో ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్, మూసాపేట్ డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, జగదీష్, రషీద్, నర్సింహా, శశాంక్, అన్నూ, అసిప్, షేరు, ఖాజా పాషా, ఫయాజ్, శివప్రసాద్ పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్ యుద్ధ వైఖరిని ఖండించాలి



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు సభ్యులు

నిజాంపేట్, అక్టోబర్ 28, ప్రభాతవార్త: సిఐటియు బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పాలస్తీనపై ఇజ్రాయిల్ దాడులను తక్షణమే ఆపాలని ప్రగతినగర్ సిఐటియు ఆటో స్టాండ్ దగ్గర శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.చంద్రశేఖర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరుదేశాల మధ్య 1942 నుండి అంతకుముందు నుండి మూడు వర్గాల ప్రజల మధ్య సరిహద్దులు వారి ప్రార్థన మందిరాలు, మసీదులు భూభాగంలో ఉన్నటువంటి ఇతర సమస్యలపైన ఒకరు పైన ఒకరు దాడులు చేసుకుంటూ ఆరోజుల్లో వేలమంది అక్కడ ఉన్నటువంటి ప్రజలు చనిపోవడం జరిగిందన్నారు. ప్రజాతంత్ర వాదులు విద్యార్థులు మేధావులు ఇలాంటి దాడులను అరికట్టాలని అన్ని ప్రాంతాలలో నిరసనలు సందేశాలు అనేక రూపంలో చేసి శాంతియుతంగా ఇరుదేశాలు ఉండాలని ఆలోచన వారికి చేరే విధంగా కార్యక్రమాలు మీరందరూ చేయాలని విజ్ఞప్తి చేస్తూ పాలసీనపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.బాలపీరు, మహేష్‌రెడ్డి, ప్రభుదాసు, శ్రీను, నరసింహా సింగోటం జలీలు తదితరులు పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్‌కు మద్దతు పలుకుతున్న యువజన సంఘాలు

## ఉప్పల్‌లో ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు



ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎన్నికల అధికారి అభిషేక్ అగస్త్య

**హైదరాబాద్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల అధికారి, అడిషనల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా అన్ని ప్రాంతాల్లో గస్తీ ముమ్మరం చేశామని, ఓటర్లకు ఇబ్బంది లేకుండా పోలింగ్ కేంద్రాలలో తగు సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అనంతరం రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట నరసింహారెడ్డి, డిసి శ్రీనివాస్, అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం : ఉప్పల

**హైదరాబాద్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సిఎం కేసీఆర్, ఎల్బీనగర్లో సుధీర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని రాష్ట్ర పర్యటకశాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నాగోల్‌లోని ఉప్పల నివాసంలో పార్టీ ప్రచారానికి సంబంధించి సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సంక్షేమ పథకాలే మళ్ళీ గెలిపిస్తాయన్నారు. సుధీర్‌రెడ్డి విజయంకోసం ముమ్మర ప్రచారం చేపడతామన్నారు.

## ఉప్పల్‌లో బండారి లక్ష్మారెడ్డి విస్తృత ప్రచారం



ఉప్పల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బండారి లక్ష్మారెడ్డి తదితరులు

**హైదరాబాద్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఉప్పల్, చిలుకానగర్ తదితర ప్రాంతాల్లో పలువురు పార్టీనేతలతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని, పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ఉప్పల్‌లో పేదల కోసం ఎన్నో పథకాలు తీసుకుని వచ్చి వారికి ఆదర్శంగా నిలిచిందని, ప్రజల కోసం పాటుపడే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. చిలుకానగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు అరటికాయల భాస్కర్, టంటం వీరేష్, నిరంజన్‌చారి, పంగ రాజేశ్వర్‌రెడ్డి, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## మలక్‌పేట కాంగ్రెస్‌లో చేరికలు : షేక్ అక్బర్



షేక్ అక్బర్ సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు, కార్యకర్తలు

**మలక్‌పేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ పథకాలు, విధానాలకు ఆకర్షితులైన వివిధ కాలనీలకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మలక్‌పేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ ప్రచారంలోభాగంగా తనకు నియోజకవర్గంలో అన్ని వర్గాల నుండి పూర్తి మద్దతు తనకు లభిస్తుందన్నారు. మలక్‌పేట నియోజకవర్గ ప్రజలందరూ ఈ సారి ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారని, చాలా మంది నాయకులు, కార్యకర్తలు తనకు స్వచ్ఛందంగా మద్దతు పలుకుతున్నారని, ఈ సారి మలక్‌పేటలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేసారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా : మైనంపల్లి



సమావేశంలో మాట్లాడుతున్న మైనంపల్లి హన్మంత్‌రావు..

**నేరెడ్‌మెట్, అక్టోబర్28 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని భారీమెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి హన్మంత్‌రావు ప్రజలను కోరారు. శనివారం వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్‌లో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ హాయంలోనే ఎన్ని వినూత్న పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ మాటల్లో పడి ప్రజలు మోసపోవద్దన్నారు. మల్కాజిగిరి ప్రజలు తనను ఆశీర్వదించి తనను భారీ మెజార్టీతో గెలిపంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు భీమరాజ్, సంపత్, ఎల్లేష్, రాజయ్య, లింగం, రాజు, కేదరి నర్సింహ్మా, లక్ష్మయ్య, బండి కుమార్, సంపత్, పిట్ల శ్రీనివాస్, నాగరాజు, కీర్తి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తీర్చడమే లక్ష్యం: మర్రి



శ్రీ సాయినగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న రాజశేఖర్‌రెడ్డి

**నేరెడ్‌మెట్ అక్టోబర్28 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోకజవర్గ పరిధిలోని ప్రజల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం వినాయక్‌నగర్ డివిజన్ శ్రీ సాయినగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేద ప్రజలకు బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూస్తానన్నారు. అనంతరం మల్కాజిగిరి కాంగ్రెస్ బి బ్లాక్ ఉపాధ్యక్షులు పోరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో సుమారు 50మంది యువకులు మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రంపె చంద్రమౌళి, మద్దెల వెంకన్నగౌడ్, బుగ్గ ఉపేందర్, గ్యారల రమేష్, వెంకటేష్ చారి, రొయ్యల క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ నేతలు



హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నేత ప్రభాకర్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు రాష్ట్ర మంత్రి టి. హరీష్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం బిఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఇంచార్జీ రావుల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ సర్కిల్‌కు చెందిన పిసిసి కార్యదర్శి పసుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ గువ్వల జలంధర్, సుధాకర్‌రెడ్డి, వంగేటి సంజీవరెడ్డి, ఎన్.సుధాకర్‌చారి, రాజమోహన్‌రెడ్డి, సంజయ్‌జైన్, మల్లికార్జున్‌గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు లక్ష్మి, మంజుల, శ్యాంసుందర్, వీరేందర్, శ్రీను,మల్లేష్, సాయిబాబా, శ్రవణ్, నరేష్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు అకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దిల్‌సుక్‌నగర్ సాయిబాబా దేవాలయంలో కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కి ప్రత్యేక పూజలు



మధుయాష్కిగౌడును సన్మానిస్తున్న నాయకులు

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపికైన కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ శనివారం దిల్‌సుక్‌నగర్ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులను సన్మానించారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో కాంగ్రెస్ జెండా మోసిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తున్నారు. ఎల్బీనగర్ చారిత్రాత్మక ప్రాంతమని అలాంటి ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, శశిధర్‌రెడ్డి, లింగాల కిషోర్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## భవిష్యత్ కార్యాచరణపై నేడు కార్యకర్తలతో పారిజాత సమావేశం

**సరూర్‌నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ టిక్కెట్‌ను ఆశించి భంగపడ్డ బాలాపూర్‌కు చెందిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి భవిష్యత్ కార్యాచరణపై దృష్టి సారించారు. బిఆర్ఎస్ పార్టీకి ధీటుగా నియోజకవర్గంనుండి కాంగ్రెస్‌తరపున పోటీచేసేందుకు తన అభ్యర్థిత్వంకోసం విశ్వ ప్రయత్నాలు చేసినా చివరకు పార్టీ అధిష్టానవర్గం కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని ఖరారు చేయడంతో పారిజాత వర్గీయులు నిరాశ చెందారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం తన భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు పారిజాత నర్సింహారెడ్డి బాలాపూర్ చౌరస్తా సమీపంలోని సిఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో నాయకుల, కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు నియోజకవర్గవ్యాప్తంగా తనతో పాటు గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేస్తున్న ప్రతి నాయకుడు, కార్యకర్త తప్పని సరిగా ఈ కీలక సమావేశానికి హాజరుకావాలని ఆమె కోరారు.

## తుర్కయంజాల్‌లో పాల్వాయి స్రవంతి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం

**హైదరాబాద్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ మునుగోడు అసెంబ్లీ ఇంచార్జి పాల్వాయి స్రవంతి అధ్యక్షతన తుర్కయంజాల్‌లోని ఓ కన్వెన్షన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పార్టీనే నమ్ముకుని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ, జీవితాన్ని ఫణంగా పెట్టిన స్థానిక నాయకులతో ఎలాంటి సంప్రదింపులు జరపకుండా వేరే పార్టీలోకి వెళ్లి వచ్చినవారికి టికెట్ కేటాయించడంపై ఆమె భగ్గుమన్నారు. టిక్కెట్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి కేటాయిస్తామని చెప్పి ఎలాంటి దరఖాస్తు చేసుకోని వారికి కేటాయించడం, అంతమాత్రానికి దరఖాస్తు చేసుకోవడం ఎందుకని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిణామాలు చూస్తుంటే బాధగా ఉందన్నారు. పార్టీకోసం త్యాగాలు చేసిన వారిని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పున్న కైలాష్ నేత, ముప్పిడి సైదులు, పైలారం రాములు, యాదమ్మ, మురళీధర్ రెడ్డి, జంగయ్య, మంచుకొండ సంజయ్, చావులపల్లి రవి, కందుల లింగయ్య, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో బీజెపి అధికారంలోకి రావడం ఖాయం : జోగు వెంకటేష్

**నేరెడ్‌మెట్, అక్టోబర్28 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీజెపి అధికారంలోకి రావడం ఖాయమని బీజెపి సీనియర్ నాయకులు జోగు వెంకటేష్ పేర్కొన్నారు. సూర్యాపేట ఎన్నికల సభలో బీసి నేతను ముఖ్యమంత్రిని చేస్తామని బీజెపి నేత అమిత్‌షా ప్రకటించడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా మోడి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో బీజెపి నాయకులు శ్రీకంత్, శేఖర్, రమేష్, బలనర్సింహ్మా గౌడ్, లక్ష్మినాయక్, నరసమ్మ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎల్‌సిహెచ్ కాలనీలో కంటి వైద్య శిబిరం

**మలక్‌పేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** ఎల్‌సిహెచ్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ నేత్రాలయ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఆదివారం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటలవరకు ఎల్‌సిహెచ్ కాలనీ కమ్యూనిటీ భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు ఎం.వి.బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి సూర్యంలు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## బిజెపి గెలుపుకోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి : సామ రంగారెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** బిజెపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి కోరారు. కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన బీజేపీ బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశానికి ఎల్బీనగర్ నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జి, కర్ణాటక రాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యే మునిరత్నంనాయుడు, సామ రంగారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారమే లక్ష్యంగా అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి ఎలిమినేటి జంగారెడ్డి, స్వామి, మంచి రాజేష్, సుందర్ నారాయణ, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, నాయకులు పాల్గొన్నారు.

## జిల్లెలగూడ కాలనీల నుండి పలువురు యువకులు బిజెపిలో చేరిక : అందెల



యువమోర్చా సమావేశంలో ప్రసంగిస్తున్న అందెల శ్రీరాములు యాదవ్

**సరూర్‌నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడకు సంబంధించిన వివిధ ప్రాంతాల నుండి పలువురు బిజెపిలో చేరారు. స్థానిక జిల్లెలగూడకు చెందిన కార్పొరేషన్ యువమోర్చా అధ్యక్షుడు బచ్చనమోని ముఖేష్ యాదవ్ ఆధ్వర్యంలో లలితానగర్, వెంకటగిరి కాలనీ తదితర ప్రాంతాల నుండి పలువురు యువకులు మహేశ్వరం నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ మేరకు ఆయన పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యెల్మేటి దేవేందర్‌రెడ్డి, కడారి జంగయ్య యాదవ్, పెండ్యాల నర్సింహ, సిద్ధిపేట ప్రభాకర్‌రెడ్డి, గడ్డం జగన్ణ, వెంకట్‌రెడ్డి, ఆవుల జగన్, బచ్చనమోని నర్సింహ యాదవ్, రాజేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నాదర్‌గుల్‌లో మహిళల ప్రచారం...** మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న అందెల శ్రీరాములుయాదవ్‌కు మద్దతుగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌లో పార్టీకి చెందిన మహిళా ప్రజాప్రతినిధులు, మహిళామోర్చా నాయకురాళ్లు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, తోట దీపికా శ్రీధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో అందెల శ్రీరాములు యాదవ్ సతీమణి, ఇతర కుటుంబ సభ్యులతో పాటు పలువురు మహిళలు గడప గడపకు తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నివేదిత, గడ్డం మమతారెడ్డి, సుష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 108లో ఉద్యోగావకాశాలు...

**హయత్‌నగర్, అక్టోబరు 28 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో ఈఎంఆర్ఐ-హెచ్ఈఆర్ఎస్ఎఫ్ నందు పైలెట్లు, ఈఎంటీలుగా పనిచేయడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుంచి ఈనెల 30, 31 తేదీలలో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రోగ్రామ్ మేనేజరు వసంత్, జిల్లా కో-ఆర్డినేటర్ రమేష్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ అర్హతలకు సంబంధించిన ధృవపత్రాలను వెంట తీసుకుని హయత్‌నగర్ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని 108 కార్యాలయంలో ఇంటర్వ్యూకి హాజరు కావాలని సూచించారు. అభ్యర్థులు జీ.ఎన్.ఎం, ఎన్ఎన్ఎం, ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీలో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. పైలెట్ కోసం 10వ తరగతి ఉత్తీర్ణతతో పాటు బ్యాడ్జ్ లైసెన్సు కలిగి ఉండాలని సూచించారు. ఇతర వివరాలకు 91542 48992, 83099 24615 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## తెలంగాణకు బిసిని సిఎం చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటనపై హర్షం

**సరూర్‌నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సూర్యాపేటలో జరిగిన బిజెపి బహిరంగ సభలో ప్రకటించడంపై బడంగ్‌పేట్ కార్పొరేషన్ ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో మామిడిపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారానికిదూరంగా అణచివేతకు గురైన బిసిల్లో హోం మంత్రి ప్రకటన కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో పేరమోని నరేష్‌యాదవ్, వేణుగౌడ్, ఎండి నవీన్, గణేష్‌గౌడ్, ఆదిల్ల పురుషోత్తం, రంగనాథ్, బాబు, రాంచందర్, కృష్ణ, జగన్ పాల్గొన్నారు.

## శివసాయినగర్‌లో సామూహిక వ్రతాలు

**సరూర్‌నగర్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని శివసాయి నగర్ కాలనీలోనున్న శ్రీ గౌరి నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో శనివారం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. టిటిడి ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో దంపతులు భక్తిశ్రద్ధలతో వ్రతాలను జరిపారు. ఈ కార్యక్రమంలో ధర్మాచార్య జనార్ధన్‌రావు, హరినాథ్, వేముల రాజేశ్వర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు సంతోష్‌రెడ్డి, వెంకట కృష్ణారావు, వెంకట రమణ, ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ గణపతిరావులతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం కారణంగా కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం మూసివేత



కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయాన్ని మూసివేస్తున్న దృశ్యం

**సైదాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త:** చంద్రగ్రహణం కారణంగా శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకు కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయాన్ని మూసివేశారు. ఆదివారం సం ప్రోక్షణ, అభిషేకము అనంతరం ఉదయం 8 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతించనున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, కార్యనిర్వాహణాధికారి యం.శ్రీనివాసశర్మ, ధర్మకర్తలు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన

**హైదరాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త :** ఉప్పల్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఉప్పల్ ప్రాజెక్ట్ అధికారి రమాదేవి, డిపిఎం యాదయ్య తెలిపారు. ఈ మేరకు శనివారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయం వద్ద ఓటు హక్కు వినియోగంపై పొదుపు సంఘాల మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజలు ఓటు వినియోగించేందుకు అవగాహన కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని, పొదుపు సంఘాల మహిళలు విధిగా కాలనీలో పర్యటించి ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు విధిగా ఓటు వేయాలని కోరారు. ఓటు వేయాలని ప్రతి ఒక్కరిని ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం : భాగ్యలక్ష్మి



మోడి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట,అక్టోబర్ 28 ప్రభాతవార్త :** బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. తెలంగాణాలో బిజెపి అధికారంలోకి వస్తే బిసినే ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించడంతో భాగ్యనగర్ జిల్లాఅధ్యక్షుడు సంరెడ్డి సురేందర్, సైదాబాద్‌డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ, నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మోడి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజల అభ్యున్నతికోసం ప్రధాని మోడి అనేక పథకాలను ప్రవేశపెట్టాడని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగాల హరిగౌడ్, బొక్క మధుసూదన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వినోద్, గణేష్, లక్ష్మణ్, రాజుముదిరాజ్, చందు, కొప్పుల దినేష్, సందీప్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని కాపాడుతాం



ఉద్యమకారుల సమావేశంలో మాట్లాడుతున్న సుధీర్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 28 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ కారులను అన్ని విధాల గౌరవిస్తూ, వారి ఆకాంక్షలకు అనుగుణంగా సిఎం కేసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎల్బినగర్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎల్బినగర్ ఎస్కే గార్డెన్స్‌లో తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ ఉద్యమ కారుల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఎల్బినగర్‌లో ఉద్యమ కారులకు సరైన గౌరవం ఉంటుందని, అదేవిదంగా 11 మంది ఉద్యమకారులకు దళితబంధు ఇవ్వడం జరిగిందని, రెండో దశలో కూడ ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఎల్బినగర్ మాజీ ఇంచార్జ్, ఉద్యమకారుడు కాచం సత్యనారాయణగుప్తా మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో ఎంతోమంది ఉద్యమకారులు ఆర్థికంగా, మానసికంగా నష్టపోయారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, ఎర్రోజు శ్రీనివాస్, విజయానంద్, రమేష్, అడాల యాదయ్య, తెలంగాణ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఇంటింటి ప్రచారం : మైనంపల్లి వాణి



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మైనంపల్లి వాణి తదితరులు

**హైదరాబాద్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** ఓల్డ్ మల్కాజిగిరి సర్దార్ పటేల్‌నగర్, దుర్గానగర్ ఏరియాలలో శుక్రవారం ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మద్దతుగా మైనంపల్లి వాణి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని 6 పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, జిఎన్‌వి సతీష్‌కుమార్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్, డివిజన్ అధ్యక్షుడు జీడి సంపత్‌గౌడ్, కొండ గౌడ్, నాగేష్‌గౌడ్, సనాది శంకర్, సుమలతయాదవ్, కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పారాలీగల్ వాలంటీర్లు ప్రజలకు న్యాయ సేవా సంస్థకు వారధి : న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** పారాలీగల్ వాలంటీర్లు ప్రజలకు న్యాయసేవా సంస్థకి వారధిగా పనిచేయాలని రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం రంగారెడ్డి జిల్లా న్యాయ సేవ సంస్థ అధ్వర్యంలో నూతనంగా ఎంపికైన పారాలీగల్ వాలంటీర్లకు శిక్షణా శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ పారాలీగల్ వాలంటీర్లు సమాజంలోని బలహీన వర్గాల వారికి, మానవ గౌరవంతో జీవించే హక్కు గురించి, రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా హామీఇవ్వబడిన అన్ని హక్కులతోపాటు విధులు, బాధ్యతలు, సమస్యల స్వభావాన్ని గురించి ప్రజలకు అవగాహన కల్పించి ఈ సంస్థల ద్వారా వివాదాలు, సమస్యలను పరిష్కరించేందుకు మండల, జిల్లా, రాష్ట్ర న్యాయ సేవా సంస్థలను సంప్రదించేలా చూడాలన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిరా మాట్లాడుతూ వాలంటీర్లు జిల్లా, రాష్ట్ర న్యాయ సేవా సంస్థనుండి సరైన అధికారంతో జైళ్లు, లాకప్‌లు, సైకియాట్రిక్ హాస్పిటల్స్, చిల్డ్రన్స్ హోమ్‌లు, అబ్జర్వేషన్ హోమ్‌లను సందర్శించాలని, ఖైదీల న్యాయ సేవా అవసరాలను చూడాలని, బాలల హక్కుల ఉల్లంఘనలు, బాల కార్మికులు, తప్పిపోయిన బాలికల అక్రమ రవాణాను సమీప న్యాయసేవల సంస్థలకు, శిశుసంక్షేమ కమిటీకి సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం పారాలీగల్ వాలంటీర్స్‌కు వివిధ న్యాయపరమైన అంశాలపైన న్యాయవాదులచేత శిక్షణనిచ్చారు. అదేవిధంగా చర్లపల్లి, చంచల్‌గూడా జైలు నుండి ఖైదీలని పారాలీగల్ వాలంటీర్స్‌ని ఎంపిక చేసిన ఖైదీలకు వర్చ్యువల్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దీపికారెడ్డి, విద్యరెడ్డి, విఙ్ఞేన్ద్రవర్మ రాథోడ్, రవి సలహాలు సూచనలు అందజేశారు.

## బిజెపి జెండా ఎగరవేస్తాం : దయానంద్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న నోముల దయానంద్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యేఅభ్యర్థిగా నోముల దయానందగౌడ్‌ను నియమించిన ఈ సందర్భంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్‌లోని ఆయన నివాసంలో నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభ్యర్థిగా నన్ను నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని నాలుగు మున్సిపాలిటీ నాలుగు మండలాలనుండి వచ్చిన నాయకులను చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఇదేఉత్సాహంతో మనమందరం కష్టపడి విస్తృతంగా ప్రచారం చేసి గెలుపే లక్ష్యంగా కంకణబద్ధులై పార్టీ కోసం పాటుపడాలని కోరారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరవేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇంచార్జ్ అరుణ్ కుమార్, బిజెపి వనపర్తి జిల్లా ఇన్చార్జ్ బోసుపల్లి ప్రతాప్, నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి, కొత్త అశోక్ గౌడ్, గంగిడి లచ్చిరెడ్డి, అంజయ్య యాదవ్, పోరెడ్డి అర్జున్‌రెడ్డి, జిల్లా, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ నాచారంలో కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచారం చేస్తున్న దృశ్యం. (ప్రభాతవార్త, నాచారం)

